


# కెసిఆర్ ఫామ్ హౌస్ దగ్గర మజ్జిగ ప్యాకెట్లు అందజేసిన బోడ స్వామి

**గజ్వేల్-సెప్టెంబర్ 8 (సత్యనిష్ఠ)**
ఎర్రవల్లి కెసిఆర్ ఫామ్ హౌస్ ముట్టడికి కార్యక్రమానికి హాజరైన చిట్యాల మండల నాయకులకు డప్పు కళాకారులకు నల్గొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ నాయకులకు, తెలంగాణ రాష్ట్ర దళిత నాయకులకు మజ్జిగ ప్యాకెట్లను నల్గొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ డిసిసి చైర్మన్ బోడ స్వామి అందజేశారు.

నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

09 బుధవారం సెప్టెంబర్ 2026 పేజీలు: 3


# కాపారపు ఉమామహేశ్వర్‌రావు మరణం పార్టీకి తీరని లోటు



**విఆర్ పురం-సత్య నిష్ఠ**
పోలవరం జిల్లా విఆర్ పురం మండల వైస్సార్ సీపీ నాయకులు కాపారపు ఉమామహేశ్వర్ రావు ఖమ్మం ప్రవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించారు కాపారపు ఉమామహేశ్వరరావు మరణ వార్త వినగానే మండలంలో స్థానిక తీవ్ర విషాదాన్ని నింపింది ఉమామహేశ్వరరావు వి ఆర్ పురం మండలం సీతంపేట గ్రామానికి చెందిన ప్రముఖ రైతు నిబంధన కలిగినటువంటి వ్యక్తి కష్టాన్ని నమ్ముకొని ఒక ఆదర్శ రైతుగా అందరితో ఎంతో మర్యాదగా మాట్లాడే వ్యక్తి హఠాత్తుగా మరణించడం పార్టీకి తీరని లోటు అని వైసీపీ రాష్ట్రప్రస్తీ సెల్ అధ్యక్షులు కొటం జయరాజు చినమట్టపల్లి మాజీ సర్పంచ్ పిట్ట రామారావు మండల జర్నల్ సెక్రెటరీ మోడెం నరేష్ యాదవ్ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలియజేశారు.

# పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

- **పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు**
- **ఉపాధి సిబ్బందిపై చర్యలకు ఆదేశం**

**సూర్యాపేట (సత్యనిష్ఠ స్టేట్ బ్యూరో గౌస్)**
విబి-జి రాంజి పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని రోజువారీ కూలీలకు నిరంతరం పని కల్పించాలని, ప్రతి కూలీకి రోజుకు కనీసం రూ. 300 ఉపాధి వేతనం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్పష్టం చేశారు. తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని ఎంపీడీవోలు, ఎంపీఓలు, విబి జి రాంజి సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన



సిబ్బంది,అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కూలీల సంఖ్యను పెంచాలి రోజుకు రూ. 300 దక్కాలి**
గ్రామీణ ప్రాంతాల్లో లేబర్ మొబిలైజేషన్ (కూలీల సంఖ్య) ను తక్షణమే పెంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) పథకం కింద మంజూరైన ఇందిరమ్మ మరుగుదొడ్ల నిర్మాణాలు, వాటికి సంబంధించిన పేమెంట్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వీటితో పాటు డ్రైన్ ఎండ్ సోక్ పిట్లు, వీఓ/ఎస్ హెచ్ జీ కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ఎక్కడా జాప్యం జరగకూడదని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**16 మంది కార్యదర్శులకు షోకాజ్.. ముగ్గురు సిబ్బందిపై చర్యలు**
విధుల పట్ల నిర్లక్ష్యం వహించి, పనుల్లో అలసత్వాన్ని ప్రదర్శించిన 16 మంది పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డిఆర్డిఓ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే విబి జి రాంజి సిబ్బందిలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఒక ఏపీఓ,ఒక కంప్యూటర్ ఆపరేటర్ మరియు ఒక ఈసీలపై తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిఆర్డిఓ సన్యాసయ్య జెడ్పి సీఈఓ డి శిరీష డిపిఓ యాదగిరి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి మృతి ఘటనపై సమగ్ర విచారణ జరపాలి

- **ప్రైవేట్ ఆసుపత్రులపై తనిఖీలు నిర్వహించాలి**
- **లంబాడి విద్యార్థి సేన**

**సూర్యాపేట (సత్యనిష్ఠ స్టేట్ బ్యూరో గౌస్)**
సూర్యాపేటలోని ప్రైమ్ హాస్పిటల్లో నాలుగు నెలల చిన్నారి మృతి చెందిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి అసలు వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరుతూ లంబాడి విద్యార్థి సేన -- సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి , జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు.చిన్నారి మృతి ఘటనకు అసలు కారణం ఏమిటి, ఆసుపత్రిలో అందించిన చికిత్స, వైద్యుల పర్యవేక్షణ, అత్యవసర వైద్య సేవలు తదితర అంశాలను పూర్తిస్థాయిలో పరిశీలించి, వైద్యపరమైన లోపం లేదా నిర్లక్ష్యం ఏమైనా జరిగిందా అనే విషయాన్ని నిష్పక్షపాతంగా విచారించాలని వారు కోరారు.అదేవిధంగా, ఇదే ఆసుపత్రికి




సంబంధించి గతంలో కూడా ఒక బాలుడు మృతి చెందిన ఘటన జరిగినట్లు తమ దృష్టికి వచ్చినందున, గత ఘటనకు సంబంధించిన రికార్డులు, అప్పట్లో జరిగిన విచారణ, అధికారులు తీసుకున్న చర్యలు, ప్రస్తుతం ఆసుపత్రి నిర్వహణలో ఉన్న నిబంధనల అమలు తదితర అంశాలను కూడా పరిశీలించాలని వినతిపత్రంలో కోరారు. ప్రస్తుత ఘటనను, గత ఘటనను విడివిడిగా కాకుండా ఆసుపత్రి నిర్వహణ, వైద్య సిబ్బంది అర్హతలు, అత్యవసర వైద్య సదుపాయాలు, అనుమతులు, గత తనిఖీలు తదితర అన్ని అంశాలను పరిశీలించి సమగ్ర నివేదిక ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. అలాగే సూర్యాపేట జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులపై సమగ్ర తనిఖీలు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఆసుపత్రులు ఏమైనా ఉంటే గుర్తించి, సంబంధిత నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లంబాడి విద్యార్థి సేన సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బానోతు హరీష్ నాయక్, సూర్యాపేట జిల్లా కార్యదర్శి నరసింహా నాయక్, సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు లకావత్ వీరన్న నాయక్, సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శివ నాయక్ పాల్గొని వినతిపత్రం అందజేశారు. ప్రజల ప్రాణాలకు సంబంధించిన వైద్య సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు కఠినంగా వ్యవహరించాలని, చిన్నారి మృతి ఘటనపై వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని లంబాడి విద్యార్థి సేన నాయకులు కోరారు.

# తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

**పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు**



**సత్య నిష్ఠ ఆర్ సి హుజూర్నగర్:** భూమికోసం, భుక్తి కోసం,పేద ప్రజల ను వెట్టి చాకిరి నుండి విముక్తి చేయటం కోసం, నైజాం నవాబులపై, నాటి దొరలపై,దేశముఖ్‌లపై భూస్వాములపై, ఖాసీం రజ్వీ,రజాకారు సేనలకు వ్యతిరేకంగా,పేద ప్రజల పక్షాన పోరాడి అమరులైన, అమరవీరుల జ్ఞాపకార్థం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 11 నుంచి 16వరకు జరిగే తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను మండలంలోని గ్రామ గ్రామాన జరిపి అమరుల ఆశయ సాధనకు పునరంకితం కావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు పార్టీ కార్యకర్తలను కోరారు. మంగళవారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల ంలోని పొనుగోడు గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు పొనుగోడు గ్రామ మాజీ సర్పంచ్, తన ఆస్తిలో తన పిల్లల తో సమానంగా మూడోవంతు ఆస్తిని సిపిఐ పార్టీకి విరాళం ఇచ్చిన ధాత త్యాగశీలి కామ్రేడ్ అనుమల లింగయ్య స్మారకస్తూపాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అప్పయ్య రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జిల్లా కనకయ్య సిపిఐ పొనుగోడు గ్రామ కార్యదర్శి వేశాల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# గాజుల అభినవ్ రాజు మృతి చాలా బాధాకరం

- **మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ -సెప్టెంబర్ 8 (సత్యనిష్ఠ)

దేవరకొండ పట్టణానికి చెందిన బీఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు తమ్ముడు గాజుల రాజేష్ కుమారుడు గాజుల అభినవ్ రాజు రోడ్డు ప్రమాదంలో మృతి చాలా బాధాకరమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం దేవరకొండ పట్టణంలో గాజుల అభినవ్ రాజు మృతదేహానికి రమావత్ రవీంద్ర కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ... చిన్న వయసులోనే గాజుల అభినవ్ రాజు మృతి చెందడం ఎంతో విషాదకరమని అన్నారు. ఆయన మృతి కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు, ఆత్మీయులకు తీరని లోటని పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో



కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని, మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతు డిని ప్రార్థిస్తు న్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ పార్టీ తరఫున, తన తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజే శారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, నేనావత్ కిషన్ నాయక్, మండల అధ్యక్షులు ఎంచీ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, కౌన్సిలర్ పొట్ట మధు,జనీబాబ, సత్తార్,తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్, అవమాన పరిచిన ఎమ్మెల్సీ తాతా మదు బర్త్ రఫ్ చేయాలి : సర్పంచ్ దున్నా శ్రీనివాస్



కోదాడ - సెప్టెంబర్ 8 (సత్యనిష్ఠ) శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను అసభ్య పద జాలంతో దుర్భాష లాడుతూ దూషించి అవమాన పరిచిన ఎమ్మెల్సీ తాతా మదును వెంటనే బర్తరఫ్ చేయాలని నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొక్క బిక్షపతి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధమైన ఉన్నత పదవిలో ఉండి శాసన సభ స్పీకర్ గా అత్యున్నత సేవలు అందిస్తున్న స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అగౌర పర్చిన ఎమ్మెల్సీ తాతా మధు వెంటనే బహి రంగ క్షమాపణ చెప్పాలని. అత్యంత గౌరవమైన స్పీకర్ వ్యక్తిని అవమానించడం అంటే సభ్య సమాజాన్ని అవ మానించి నట్లేనన్నారు. బాధ్యతా యుత మైన పదవులు ఉన్న వారు. ఎదుటి వారి మనోభావాలు దెబ్బ తీయకుండా వ్యవహ రించాలన్నారు. భవిష్యత్తు లో రాజ్యాంగ పరమైన పదవులు పొందేందుకు వీలు లేకుండా తాతా మధు పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్ మండల పార్టీ అధ్యక్షుడు మొక్క బిక్షపతి కోరారు.

## కేంద్ర కార్మిక సంఘాల సలహా బోర్డు నుండి సంఘాలను తొలగించడం సరైన పద్ధతి కాదు సిఐటియు

**సత్య నిష్ఠ ఆర్ సి హుజూర్నగర్ గరిడేపల్లి:** కేంద్ర కార్మిక సంఘాల సలహా బోర్డు నుండి సంఘాల ను తీసి వెయ్యటం సరైన పద్ధతి కాదు అని సిఐటీయూ జిల్లా నాయ కులు ఎస్ కే యాకుబ్ అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎదురుగా నిరసన వ్యక్తం చేసారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు షేక్ యాకోబు మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాల సలహా బోర్డు నుంచి ముఖ్యమైన సంఘాలు సిఐటియు ఏఐటియుసి ఐఎన్టియు సంఘాలను లేకుండా స్వతహాగా సలహా



మండలి నడుపుకోవటం కార్మికులను మరింత దెబ్బతీసే విధంగా ఉందని అన్నారు మోడీ ప్రభుత్వం నామమాత్రంగా ఒకటి రెండు ప్రభుత్వ సంస్థలు చాలు కొమ్ముకాస్తుందని యాకూబ్ అన్నారు వెంటనే యధావిధిగా కేంద్ర కార్మిక సంఘాల సలహా బోర్డులో సిఐటియు ఏఐటియుసి ఐ ఎన్ టి సి .ఐ టి యు సంఘాలను ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని లేని ఎడల దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని షేక్ యాకూబ్ అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిపి యూనియన్ అధ్యక్షులు కొండ సైదులు గౌరవ అధ్యక్షులు గోపగాని సత్య నారాయణ ఉపాధ్యక్షులు రావుల వెంకన్న బొంత వెంకటరెడ్డి మందాది ఉమా మచ్చ సైదమ్మ మేకపోతుల సైదులు లక్ష్మమ్మ పొందు భాస్కర్ నెహారు వెంకటేశ్వర్లు సరిత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజంలో గుర్తింపు



కోదాడ - సెప్టెంబర్ 8 (సత్యనిష్ఠ) విద్యతోనే నేటి సమాజంలో గుర్తింపు లభిస్తుందని, సన్మార్గము సత్ప్రవర్తనతో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచు కొని లక్ష్య సాధనకు కృషి చేయాలని నడిగూడెం కే ఎల్ ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ నాయక్ కోరారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం పురస్కరించు కొని జాతీయ సేవా పథకం యూనిట్ 1, అండ్ 2 ఆధ్వర్యం లో మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసు కొని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసు కోవాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకు లను శాలువ లతో సత్కరించారు. జాతీయ సేవా పథకం యూనిట్ అధికారులు కర్నాటి శ్రీధర్, జి. నాగరాజు అధ్యాపకులు కృష్ణ ,మహేష్ ఉపేందర్ ,ఈశ్వర్ ,రజిత వెంకటేశ్వరరావు ,కొల్లు శ్రీనివాస్, డి శ్రీనివాసరావు, తేజస్విని, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి సాగర్‌లో గణేష్ మండప నిర్వాహకులతో పోలీసుల సమావేశం

- **డీజేలకు అనుమతి లేదు.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**సత్య నిష్ఠ :తిరుమలగిరి సాగర్,** నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని తిరుమలగిరి సాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ మండపాల నిర్వాహకులు, శాంతి కమిటీ సభ్యులతో పోలీసుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశా నికి నాగార్జునసాగర్ సీఐ శ్రీను నాయక్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, తిరుమలగిరి సాగర్ ఎస్సై వీరశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ శ్రీను నాయక్‌గా మాట్లా



డుతూ.. గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా, సామరస్య పూర్వక వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించాల ని సూచించారు. అనుముల మండలం, తిరుమలగిరి సాగర్ మండలంలోని గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసు శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. డీజేలకు అనుమతి లేదని సీఐ స్పష్టం చేశారు. పోలీసుల సూచనలు, నిబంధనల ను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాల ని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గణేష్ ఉత్సవాల సందర్భం గా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో శాంతి కమిటీ సభ్యులు, వివిధ గణేష్ మండపాల కమిటీ సభ్యులు, గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదేవి రెడ్డి త్వరగా కోలుకోవాలని గుండాల నరేష్ ఆధ్వర్యంలో పూజలు

**చిట్యాల-సెప్టెంబర్ 8( సత్య నిష్ఠ):** ఇటీవల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి గారి ఇంటి మీద దాడి చేసి వాళ్ళ అమ్మగారు ఆయన నాగం శ్రీదేవి రెడ్డి గారిని భయభ్రాంతులను గురి చేసి గాయపరిచిన సందర్భంలో ఆమె అనారోగ్యం తో గుండె నొప్పి వచ్చి హైదరాబాదులోనే యశోద హాస్పిటల్ చికిత్స పొందుతూ ఉన్న సందర్భంగా ఆమె త్వరగా కోలుకోవాలని నంగళ వారం చిట్యాల బిజెపి పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ ఆధ్వర్యంలో చిట్యాల కనకదుర్గ అమ్మవారి ఆలయంలో పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు మాస శ్రీనివాస్ సీనియర్ నాయకులు



కన్నబోయిన మహా లింగ యాదవ్ యాదవ్ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గంజి గోవర్ధన్ జిల్లా కౌన్సిల్ మెంబర్ కూరేళ్ల శ్రీనివా స్ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న గౌడ్ జయరావు రామకృష్ణ బిజెపి బీజేపీ నాయకులు గోషిక వెంకటేశం కంచర్ల శంకర్ రెడ్డి బిజెపి యువ నాయకులు నీలం మధు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల దాష్టీకం హేయమైన చర్య

- సీఎం రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలి!
- కోదాడలో భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం
- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్.



**కోదాడ – సెప్టెంబర్ 8 (సత్యనిష్ఠ)** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా, కాంగ్రెస్ ప్రభుత్వ కనుసన్నల్లో ప్రతి పక్ష బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ముఖ్యంగా మహిళా శాసన సభ్యుల పై పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తూ కోదాడ లో నిరసన జ్వాలలు ఎగిసి పడ్డాయి. ప్రభుత్వ అప్రజా స్వామిక చర్యలను ఎండ గడుతూ కోదాడ పట్టణం లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యం లో మంగళవారం భారీ నిరసన మరియు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు పోలీసుల దౌర్జన్యాలకు వ్యతి రేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ హోరెత్తించారు. ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వ తీరు పై తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. మాజీ మంత్రులు, సీనియర్ మహిళా శాసన సభ్యుల పట్ల పోలీసు లు వ్యవ హరించిన తీరు కౌరవ సభను తలపించేలా, దుశ్శాసన పర్వాన్ని గుర్తు చేసేలా ఉందని మల్లయ్య యాదవ్ మండిపడ్డారు. ఇలాంటి అనైతిక దాడిని ఖండించాల్సిన ముఖ్యమంత్రి, దాన్ని వక్రీకరి స్తూ పోలీసు లను వెనకేసుకు రావడం ఆయన అహంకారానికి నిదర్శనం అని, ఎన్నికల్లో అమలు కాని హామీ లిచ్చి గద్దె నెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇన్నాళ్లవుతున్నా ప్రజల కిచ్చిన ఏ ఒక్క హామీని నెర వేర్చ లేదు. ఆ వైఫల్యం నుండి, ప్రజా సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ముఖ్యమంత్రి ఉద్దేశ పూర్వకంగా అసెంబ్లీలో సభను పక్క దారి పట్టిస్తున్నారని, ఒక వైపు గాంధేయవాదం గురించి మాట్లాడే రేవంత్ రెడ్డి, మరో వైపు రాష్ట్రాన్ని అగ్ని గుండంగా మారుస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో నడి బజారు లో పట్ట పగలే హత్యలు, దోపిడీలు, మహిళ లపై అత్యాచారాలు జరుగు తున్నాయి. హోం మంత్రి బాధ్యతలు కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి శాంతి భద్రతలను గాలికి వదిలేశారు. రాష్ట్ర ప్రజల సంపద ను దోచు కుని ఢిల్లీకి కప్పం కట్టేందుకే కాంగ్రెస్ నాయకులు పని చేస్తున్నారని, తెలంగాణ ప్రజా ధనాన్ని ఢిల్లీకి దోచి పెడుతూ తెలంగాణ సమాజానికి నమ్మక ద్రోహం చేస్తున్నారని ధ్వజ మెత్తారు. తెలంగాణ సాధకుడు, జాతి పిత కేసీఆర్ గారిపై బురద జల్లే ప్రయత్నం చేస్తే ఆకాశం మీద ఉమ్మివేసినట్లేనని, అది తిరిగి మీ ముఖం మీదే పడు తుందని ముఖ్యమంత్రి ని హెచ్చరించారు. ఆవేశంలో ఎవరైనా ఒక మాట జారితే ఉదయాన్నే ఇళ్ల లోకి చొర బడి అరెస్టులు చేస్తున్న పోలీసులు.. మరి మహిళా ప్రజా ప్రతినిధుల పై జరిగిన దాడిపై ఎందుకు చర్యలు తీసు కోవడం లేదని ప్రశ్నించారు. మహిళా ఎమ్మెల్యే లపై దాడికి నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే తన పదవి కి రాజీనామా చేయాలనీ, దాడికి పాల్పడిన పోలీసు అధికారుల పై తక్షణమే చట్ట పరమైన, కఠిన చర్యలు తీసు కోవాలనీ, రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రజా సమస్యల పై, ప్రజల కు ఇచ్చిన 6 గ్యారంటీల అమలు పై 7అసెంబ్లీలో సమగ్ర మైన, సుదీర్ఘ మైన చర్చ జరగాలని డిమాండ్ చేశారు. ప్రజా స్వామ్య పరి రక్షణ కోసం, ప్రభుత్వ అరాచకాలకు వ్యతి రేకంగా బీఆర్ఎస్ పార్టీ తన పోరాటాన్ని ఇలాగే కొన సాగిస్తుందని మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు. నడిగూడెంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ను అదుపు లోకి తీసుకున్న పోలీసులు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

- బిజెపి రాష్ట్ర నాయకులు ఓర్సు వేలంగి రాజు.



**కోదాడ – సెప్టెంబర్ 8 (సత్యనిష్ఠ)** బిజెపి నడిగూడెం మండల మాజీ ఉపాధ్యక్షులు షేక్ లతీఫ్ మృతి చెందిన విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు ఓర్సు వేలంగి రాజు వారి కుటుంబానికి అండగా నిలుస్తూ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయన స్వగృహము శ్రీరంగాపురం గ్రామంలో మాట్లాడుతూ బిజెపి పార్టీ కార్యక్రమాలలో చురుకైన పాత్ర వహించారని, ఆయన సేవలు పార్టీ ఎల్ల వేళలా గుర్తుంచు కుంటుందని, లతీఫ్ లేని లోటు గ్రామానికి పార్టీకి తీరని నష్టమేనన్నారు. కుటుంబ సభ్యులకు పార్టీ నాయకులు కార్యకర్తలు అండగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నడిగూడెం మండల అధ్యక్షులు బండారు వీరబాబు యాదవ్, అనంతగిరి మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్, చిలుకూరు మండల అధ్యక్షులు పారేల్లి మహేష్, కోదాడ రూరల్ అధ్యక్షులు గాదరి పుల్లారావు, నడిగూడెం మండలం మాజీ అధ్యక్షులు దున్న సతీష్, మండల ప్రధాన కార్యదర్శులు రౌత్ కళ్యాణ్, కేశగాణి పాపయ్య, నడిగూడెం మండల యువమోర్చా అధ్యక్షులు చెన్నకేశ గోపాలకృష్ణ, ఉపాధ్యక్షులు బీరవెల్లి గోపాల్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిలక బాలకృష్ణ, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి బండారు శోభారాణి, జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు తాళ్లూరి రామకృష్ణ, నాయకులు మల్సూర్, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి: 1104 యూనియన్**




**నల్లగొండ– సెప్టెంబర్ 8 ( సత్య నిష్ఠ):** విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి ఉద్యోగులపై పెరుగుతున్న పనిభారాన్ని తగ్గించాలని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ జిల్లా కార్యదర్శి, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి నిమ్మచెట్ల వెంకటయ్య డిమాండ్ చేశారు. కొత్త సబ్‌స్టేషన్లు నిర్మిస్తున్నప్పటికీ అవసరమైన సిబ్బంది, సాంక్షన్ పోస్టులు మంజూరు చేయడం లేదన్నారు. దేవరకొండ, మిర్యాలగూడ ప్రాంతాల్లో 10--15 తండాలకు ఒక్క లైన్‌మెన్ మాత్రమే ఉండటంతో ఉద్యోగులపై తీవ్ర పనిభారం పడుతోందని తెలిపారు.నల్లగొండ జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. సాయిబాబా ఉద్యోగ విరమణ సభ, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా వెంకటయ్య నియామకానికి అభినందన సభ నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు వేముల వెంకటేశ్వర్లు, రాష్ట్ర అడ్వైజర్ ఆర్. జనార్దన్‌రెడ్డి, డిస్కం నాయకులు వేణు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.పీఆర్సీ కమిటీ ఏర్పాటు చేయాలి 2026 జనవరి 1 నుంచి అమలుకావాల్సిన పీఆర్సీ కోసం వెంటనే కమిటీ ఏర్పాటు చేయాలని వెంకటయ్య కోరారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 19 వేల మంది ఆర్టిజన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 15 లేదా 16న ప్రభుత్వంతో జరిగే చర్చల్లో 14 డిమాండ్లపై స్పష్టమైన హామీ రాకపోతే రాష్ట్ర జేఏసీ ప్రకటించే ఉద్యమ కార్యాచరణకు నల్లగొండ జిల్లా ఉద్యోగులు పూర్తి మద్దతు ఇస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబా ,రాష్ట్ర అధ్యక్షులు వేమూరి వెంకటేశ్వర్లు, కంపెనీ అధ్యక్షులు వేణు , కంపెనీ కార్మికుల అధ్యక్షులు వెంకన్న, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి వెంకటయ్య ,టి. శ్రీనివాసులు ప్రాంతీయ కార్య నిర్వాహక అధ్యక్షులు ఉ నల్లగొండ డివిజన్ కార్యదర్శి, జిల్లా సలహాదారులు మేరెడ్డి రామిరెడ్డి , జిల్లా అధ్యక్షులు జయపాల్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు చిరుగుడు శ్రీనివాస్ అన్ని డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు వివిధ సర్కిల్ వచ్చిన ప్రాంతీయ అధ్యక్ష, కార్యదర్శులు, కార్మిక సోదర సోదరులందరూ పాల్గొనడం జరిగింది.



# రాష్ట్రంలో ప్రజా సమస్యలు లేవా..?

- **అసెంబ్లీ సమావేశాలు ఎవరి కోసం..?**
- **మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆగ్రహం**

**నల్గొండ-సెప్టెంబర్ 08 (సత్య నిష్ఠ)**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అసెంబ్లీ సమావేశాల తీరుపై మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజలు, రైతులు ఎన్నో కష్టాలు పడుతుంటే, ప్రభుత్వం మాత్రం ప్రజా సమస్యలను గాలికొదిలేసి కేవలం ప్రతిపక్షాలపై రాజకీయ విమర్శలు చేయడానికే అసెంబ్లీని వాడుకుంటోందని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన మాట్లాడిన ముఖ్యాంశాలు: రైతాంగం, అన్ని వర్గాల ఇబ్బందులు: ఎల్నినో ప్రభావం వల్ల సకాలంలో వర్షాలు పడక రైతాంగం తీవ్రంగా నష్టపోతోంది. రాష్ట్రంలో నీటి ఎద్దడి స్పష్టంగా కనిపిస్తోంది. కేవలం రైతులు మాత్రమే కాదు... విద్యార్థులు, ఉద్యోగులు, చిరు వ్యాపారులు ఇలా అన్ని రంగాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కానీ ప్రభుత్వానికి ఈ సమస్యలేవీ పట్టడం లేదు. వ్యక్తిగత విమర్శలకే ప్రాధాన్యమా?: రాష్ట్రంలో అసలు ప్రజా సమస్యలే లేనట్లుగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన అసెంబ్లీ సమావేశాలు, కేవలం ప్రతిపక్షాల మీద నోరు పారేసుకోవడానికే అన్నట్లుగా సాగుతుండటం దురదృష్టకరం.



అసెంబ్లీ ప్రజా దేవాలయం: శాసనసభ అనేది ప్రజాప్రతినిధులు తమ వ్యక్తిగత నోటిదురుసుతనం తీర్చుకోవడానికి కట్టిన భవనం కాదు. "మీకు నచ్చిన వాళ్లు రావాలి, నచ్చని వాళ్లు రావద్దు" అని కండిషన్లు పెట్టడానికి అదేమీ మీ అమ్మ నాన్న కట్టించిన చిల్డ్రన్ రూమ్ కాదు. అది పవిత్రమైన ప్రజా దేవాలయం. ప్రజలే నిర్ణేతలు: ఆ సభలో ఎవరు ఉండాలి, ఎవరు ఉండకూడదు అనేది నిర్ణయించే అధికారం కేవలం ప్రజలకు మాత్రమే ఉంటుంది. ఇకనైనా ప్రభుత్వం ఇలాంటి చిల్లర ప్రయత్నాలు మానుకోవాలని రావుల శ్రీనివాస్ రెడ్డి హితవు పలికారు. సభను రాజకీయ వేదికగా మార్చకుండా, ప్రజల కష్టాలను తీర్చేలా చట్టాలు చేయడంపై, ప్రజా ఉపయోగకర నిర్ణయాలపై దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# నిర్బంధాలతో ఉద్యమాల్ని ఆపలేరు సిఐటియు

**అక్రమ అరెస్టులకు ఖండిస్తూ**

**తొమ్మిదిన నిరసన ప్రదర్శనలు**

**నల్గొండ-సెప్టెంబర్ 08 (సత్య నిష్ఠ)**

ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18,000/- లు అసెంబ్లీ సమావేశాల్లో నిర్ణయించాలని జూట వంఅ సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించాలని ఇతర డిమాండ్స్ అన్నింటిని పరిష్కరించాలని కోరుతూ ఈ రోజు సెప్టెంబర్ 8న చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ధర్నా ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ముందస్తు అరెస్టులు, తీవ్రమైన నిర్బంధం,అనేక ఆటంకాలను అధిగమించి వేలాదిమంది ఆశా వర్కర్లు ఛలో హైదరాబాద్ కు తరలివచ్చారు. ధర్నా చౌక్ లో ధర్నా చేయకుండా శాంతియుతంగా ప్రదర్శన చేస్తున్న ఆశాలపై నిర్బంధాన్ని ప్రయోగించడాన్ని సిఐటియు నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ్మల వీరారెడ్డి ఎండి సలీం లు తీవ్రంగా ఖండించారు అక్రమ అరెస్టులను ఖండిస్తూ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల పట్టణ కేంద్రాల్లో నిరసన ర్యాలీ నిర్వహించాలని పిలుపునిచ్చారు . ఆశా వర్కర్ల శాంతియుత ప్రదర్శన పై మహిళలని చూడకుండా పోలీసులు అరెస్టులు చేయడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. గాయాలయ్యాయి. స్పృహ తప్పి పడిపోయారు.

ప్రజాపాలన అంటూ మరొకవైపు నిర్బంధ పాలన కొనసాగించడం సరైనది కాదని ఈ అప్రజాస్వామికమైన విధానాన్ని నిర్బంధ పాలనను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మానుకోవాలని లేకపోతే రాష్ట్ర ప్రభుత్వానికి కార్మిక వర్గం తగిన బుద్ధి చెప్తారని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద ధర్నా చేసుకునే అవకాశం కల్పించాలని సెప్టెంబర్ 4వ తేదీన పోలీసులకు పర్మిషన్ కోసం లెటర్ ఇచ్చామని అయినా రాష్ట్ర ప్రభుత్వం పరిమిషన్ ఇవ్వకుండా ఈ విధంగా నిర్బంధాన్ని ప్రయోగించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఒక వైపు ప్రజా పాలన అంటూ మరొకవైపు నిరసన తెలియజేసే హక్కు కూడా లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ఈరోజు ఉదయం సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ని జిల్లాలో అనేకమంది సిఐటియు నాయకులను మరియు వేలాది మంది ఆఆశా వర్కర్లను ముందస్తు అరెస్టులు చేయటంతో పాటు అన్ని చోట్ల తీవ్రమైన నిర్బంధాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగించింది. అయితే నిర్బంధాలతో పోరాటాలను ఆపలేరని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలను పరిశీలించి పరిష్కారం చేయాలని లేకపోతే పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్నీ హెచ్చరించారు.

అసెంబ్లీ సమావేశాలు ముగించే లోపు ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18,000/- లు నిర్ణయించాలని, జూట వంఅ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆగస్టు 14వ తేదీన ప్రజావాణిలో ఇచ్చిన వినతి పత్రంలోని డిమాండ్స్ అన్నింటినీ పరిష్కరించాలని లేనియెడల ఆశా వర్కర్లందరూ నిరవధిక సమ్మెకు సిద్ధమవుతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వ నిర్బంధాన్ని నిరసిస్తూ రేపు సెప్టెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల,పట్టణ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. నల్గొండ జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో ఆశాలంతా పెద్ద ఎత్తున పాల్గొని నిరసనలు తెలియజేయాలని పిలుపునిచ్చారు.